


ఈ దేశ సౌభాగ్యమంతా
యువజనుల చేతుల్లోనే ఉంది
- సర్దార్ వల్లభాయ్ పటేల్


# జనస్వరం

అక్షరమే ఆయుధం

www.janaswaram.com


**పాఠకులకు విజ్ఞప్తి**

జనస్వరం న్యూస్ తెలుగు వారపత్రిక ద్వారా తక్కువ ఖర్చుతో పుట్టినరోజు శుభాకాంక్షలతో పాటు అన్ని కార్యక్రమాలకు ప్రకటనలకు సంప్రదించండి.
మా మెయిల్ ఐడీ : janaswaramnews@gmail.com
మొబైల్ నెంబర్ : 9642067900


సంపుటి : 1 | సంచిక : 75 | ఎడిటర్ : నరేష్ సాకే | వార సంచిక : (02-01-2022) | పేజీలు : 6

janaswaramNEWS / 9642067900


## ప్రైమరీ హెల్త్ సెంటర్‌లో సదుపాయాలు కల్పించాలి

### సచివాలయ సిబ్బందికి వినతి పత్రం అందజేసిన జనసేన నాయకులు

**విశాఖపట్నం,(జనస్వరం) :** విశాఖపట్నం 88వ వార్డులో గల ప్రైమరీ హెల్త్ సెంటర్ లో గత 4 నెలల నుండి సరైన సదుపాయాలు, స్టాఫ్ లేకపోవడం వలన వైద్యం నిమిత్తం వస్తున్న ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గుర వుతున్నారని స్థానిక జనసేన పార్టీ నాయకులు వబ్బిన జనార్ధన శ్రీకాంత్, వార్డు సచివాలయం అధికారుల దృష్టికి తీసుకుని వెళ్లడం జరిగింది. అధికారులతో మాట్లాడుతూ 4 నెలల క్రితం ఈ వైద్య అనే ప్రైవేట్ సంస్థ ఆధీనంలో అందుబాటులో ఉన్నప్పుడు 3 లో..

## జనస్వరం నూతన సంవత్సర క్యాలండర్ ఆవిష్కరణ



**విశాఖపట్నం, (జనస్వరం) :** జనసేనపార్టీ ఉత్తరాంధ్ర కార్యాలయం లో జనస్వరం తరపున డిజైన్ చేసిన 2022 క్యాలెండర్స్ పార్టీ ప్రధాన కార్యదర్శులు తమ్మిరెడ్డి శివశంకర్, బొలిశెట్టి సత్యనారాయణ, జన సేన నాయకులు వన్నెంరెడ్డి సతీష్ కుమార్, తదితర జనసేన నాయ కులు ఆవిష్కరించారు. బొలిశెట్టి సత్య మాట్లాడుతూ పార్టీకి అనుబం ధంగా నడుస్తున్న జనస్వరం న్యూస్ ఎంతగానో ఉపయోగపడుతుంద న్నారు. జనసేన పార్టీ కార్యక్రమాలను బాహ్య ప్రపంచానికి తెలియజే స్తున్నందుకు ధన్యవాదాలు తెలిపారు.

శివశంకర్ మాట్లాడుతూ సాధారణ జనసైనికుడు పవన్ కళ్యాణ్ ఆశయాలను, సిద్ధాంతాలను నమ్మి పార్టీ కోసం న్యూస్ మీడియాను ప్రారంభం చేయడం గొప్ప విషయమని కొనియాడారు. పార్టీకి అన్ని విధాలుగా సహకరిస్తున్న జనస్వరం న్యూస్ మరింత ఎత్తుకు ఎదగాలని కోరుకుంటున్నానన్నారు.

సతీష్ మాట్లాడుతూ ఒక సామాన్యుడు జనసేన పార్టీ కోసం ఇంత కృషి చేయడం గొప్ప విషయమని, ఇలాంటి జనసైని కులే పార్టీకి కొండంత అండ అని అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు, జనసైనికులు తదితరులు పాల్గొన్నారు.


**సినిమా టిక్కెట్లపై ఏకాగ్రత ఎందుకు?** — వివరాలు 3 లో ...

**ముందస్తు అరెస్టులు సరికావు?** — వివరాలు 3 లో ...

**“జనంకోసం - జనసేన”లో పాడేరు జనసేన నాయకులు** — వివరాలు 4 లో ...

**జనసేనతోనే ప్రజా సమస్యల పరిష్కారం** — వివరాలు 5 లో ...





## ఆత్మకూరులో ఏర్పాటు చేయాల్సిన పరిశ్రమ తరలింపు అన్యాయం?

• ఆత్మకూరు నియోజకవర్గ ఇంఛార్జ్ నలిశెట్టి శ్రీధర్

**ఆత్మకూరు, (జనస్వరం) :** ఆత్మకూరు నియోజకవర్గం కేంద్రం నుండి బద్వేలుకు తర లివెళ్లిన సెంచరీ ప్లైవుడ్ కర్మాగారం తిరిగి ఆత్మకూరు తరలించేలా చేపట్టవలసిన పోరాటాలు, పారిశ్రామిక పార్కు అభివృద్ధి చెందేందుకు చేపట్టవలసిన చర్యల గురి ంచి చర్చించేందుకు ఈ రోజు స్థానిక జనసేన పార్టీ కార్యాలయంలో అఖిల పక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జనసేన నాయకులు మాట్లాడుతూ, నెల్లూరు జిల్లాలో అన్ని రంగాల్లో దశాబ్దాలుగా దగాకు గురవుతున్న, మన ఆత్మ కూరు ప్రజానీకం మరోసారి దగా కాబడిందన్నారు. స్థానిక ఎమ్మెల్యే, మంత్రి మేకపాటి గౌతమ్ రెడ్డిచే ఎంతో ఆర్భాటంగా, అట్టహాసంగా శంకుస్థాపన చేయబడిన సెంచరీ ప్లైవుడ్ పరిశ్రమ, ఇక్కడి నుండి తరలింపునకు గురై, కడప జిల్లా బద్వేలులో సీఎంచే శంకుస్థాపన చేయబడింది. ఈ చర్య తో దశాబ్దాలుగా పదేపదే దగాకు గురి కాబడ్డ మన ఆత్మకూరు ప్రజానీకం మరొకసారి దగాకి గురయ్యారు. సీఎం తన సొంత జిల్లా అయిన బద్వేల్‌లో పరిశ్రమ పెట్టదలచుకుంటే మరో పరిశ్రమను తీసుకుని వచ్చే అవకాశాలు 2 లో..

## అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా నెల్లూరు నెక్లెస్‌రోడ్డు

- టీడీపీ నిర్మాణ వైఫల్యం
- వైసీపీ నిర్వహణ వైఫల్యమే..
- ఎప్పుడూ సినిమా టికెట్లపై కాక నగర వాసులకు ఉచితంగా ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించేందుకు పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయాలి
- జనసేన జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్

**నెల్లూరు, (జనస్వరం) :** నగ రంలో నెక్లెస్ రోడ్డు ను జన సైనికులతో కలిసి జన సేన జిల్లా ప్రధాన కార్య దర్శి గునుకుల కిషోర్ పర్యటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 25 కోట్ల రూపాయల వ్యయంతో నెల్లూ రుకి ప్రతిష్టాత్మకం గా సందర్శన ప్రా ంతంగా మార్చా లని నిర్మించిన నెక్లెస్ రోడ్డు నిరు పయోగంగా ఉం ది. పూర్తిగా నిర్మాణ లోపంతో మెయిం టినెన్స్ లేక అసాంఘి క కార్యకలాపాలకు నెలవుగా మారింది. గుత్తే దారుల స్వార్థంతో పూర్తిగా లోప భూయిష్టంగా నిర్మిత మైన ఈ నెక్లెస్ రోడ్డు ఎవరికి ఉపయోగపడకుండా ఉంది. రోడ్ల అంతా పగుళ్ళు కింద చెరువు కోట గురై రోడ్ల పరిస్థితి ఏర్పడుతుంది ప్రజా




ధనంతో నిర్మించిన ఆస్తులను, గత టీడీపీ హయాం లో ఎన్నికల సమయంలో హడావుడిగా చేపట్టిన నిర్మాణాలు పూర్తవకుండానే ప్రభుత్వం మారిపోవడం తో అధికారంలోకి వచ్చిన వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం జరిగిన నిర్మాణాలను పూర్తి చేయకుండా వదిలేసిం దని కిషోర్ ధ్వజమెత్తారు. కాపాడాల్సిన కార్పొరేషన్ అధికారులు నెల్లూరు నగర మునిసిపల్ నాయకులు చోద్యం చూస్తున్నారు. ఇలా ఒకటి కాదు నగరంలోని పలు ప్రాంతాల్లో ప్రజాధనంతో నిర్మించబడిన సగం ఆస్తులు నిరుపయోగంగా ఉన్నాయన్నారు. కొత్తవాటి ని ప్రారంభించేముందు నిధులు సరిగా సరి చూసు కొని ఉన్న వాటిని పూర్తి చేస్తే బాగుంటుందని జన సేనపార్టీ ద్వారా తెలియజేస్తున్నామని అన్నారు. దీని దగ్గర పెద్ద చెరువు ఉంది ట్యాంక్బండ్ ఉంది దీనిని పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి పరిస్థితి పూర్తిగా ఉచి తంగా నగర ప్రజలకు వినోదాన్ని అందించిన వార వుతారు. దీన్ని మర్చిపోయి ఇప్పుడు సినిమాలపై పడి అధికార పార్టీ నాయకులు ఏడుస్తున్నారు. వైసీపీ ప్రభు త్వం అభివృద్ధిని గాలికొదిలేసి సినిమా పరిశ్రమపై పగతీర్చుకునే ప్రయత్నం చేస్తోందని విమర్శించారు. నెల్లూరు నగరంలోని కాపు భవనం, రాజీవ్ గృహ కల్ప భవనాలు 80 శాతం పనులు పూర్తయిందని, మిగిలిన పనులు కూడా పూర్తి చేసి ప్రజలకు అందు బాటులోకి తీసుకురావాలని అన్నారు. వైసీపీ టీడీపీ ప్రభుత్వాలు ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తూ అరాచకాలకు పాల్పడుతున్నారు అని ఆయన మండి పడ్డారు. రూ.25 కోట్లతో నిర్మించిన నెక్లెస్ రోడ్డు పూర్తిగా దెబ్బతిని పగుళ్లు ఏర్పడి శిథిలావస్థకు చేరిం దని ఆయన తెలిపారు.

# మన చదువులు - ప్రభుత్వం తీసుకోవాల్సిన చర్యలు

**ఎడిటోరియల్**



కడప జిల్లాకు చెందిన శ్రీనివాస్ ఇంట్లో ఆర్థిక పరిస్థితి బాగోలేకపోవడంతో 10వ తరగతిలోనే చదువులకు స్వస్తి చెప్పి, కుటుంబాన్ని పోషించడం కోసం కులీ పనులకు వెళ్లడం మొదలుపెట్టాడు. చిత్తూరు జిల్లాకు చెందిన మురళి బీటెక్ చదివి కూడా తిరుపతి నుండి రంగంపేట వరకు ఆటో నడుపుతూ జీవనం సాగిస్తున్నాడు. అదే జిల్లాకు చెందిన మరొక యువకుడు నాగార్జున ఎంబిఏ చదివి ఉద్యోగ అవకాశాలు లేక ఒక కిరణషాప్ పెట్టుకొని జీవనం సాగిస్తున్నాడు. తూర్పు గోదావరి జిల్లాకు చెందిన కిరణ్ ది కూడా ఇంచుమించు ఇలాంటి పరిస్థితే. దీనితో అతనికున్న ఎకరం పొలంలో వ్యవసాయం చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. శ్రీనివాస్, మురళి మరియు కిరణ్ ఇలా ఒక ప్రాంతానికి చెందిన యువత మాత్రమే కాదు, రాష్ట్రంలో అన్నీ ప్రాంతాల్లో ఏ యువతిని అడిగిన, ఏ యువకుణ్ణి అడిగిన ఇదే పరిస్థితి. కొందరు చదివిన చదువులకు ఉద్యోగాలు లేక పనులుకెళ్తే మరికొందరు ఉద్యోగం చేయడానికి కావల్సిన మెళకువలు లేకపోవడంతో పనుల్లో చేరగా ఇంకొందరు చదువుకోవడానికే వారి ఆర్థిక పరిస్థితి సరిగ్గా ఉండేది కాదు. చదివిన చదువులకు ఉద్యోగాలు లేక కొందరు, ఉన్న అతి కొద్ది ఉద్యోగాలకు కావల్సిన మెళకువలు లేకపోవడంతో మరి కొందరు, చదువుకోవడానికీ ఆర్థిస్తోమత లేక ఇంకొందరు.. ఇలా రాష్ట్రంలోని చాలామంది యువత ఉద్యోగాలు లేక నిరుద్యోగులుగా కులీ పనులు, వ్యవసాయ పనులు, ఆటోలు నడుపుకుంటూ, ట్యూషన్లు చెప్పుకుంటూ బతుకు వెళ్లదీస్తున్నారు. మరికొందరు. వేరే ప్రాంతాలకు / రాష్ట్రాలకు వలసలు వెళ్లిపోతున్నారు.

కళాశాల యునివర్సిటీ స్థాయిల్లో విద్య ప్రమాణాలు. పెంచి తద్వారా ఉద్యోగం సాధించుకోవడానికి కావల్సిన మెళకువలు చెప్పడంలో. ప్రభుత్వం ఘోరంగా విఫలం అయ్యింది. ప్రస్తుత రాష్ట్రంలో గల దాదాపు అన్నీ కళాశాలలు యునివర్సిటీల్లో చదువులు అంతంత మాత్రమే. చదివిన చదువులకు, చేయబోయే ఉద్యోగాలకు సంబంధం లేకుండా తయారయ్యింది పరిస్థితి. విద్యార్థి చదివిన చదువులకు, తాను చేయబోయే ఉద్యోగానికి ఏమాత్రం పొంతనలేదు. దేశ రాష్ట్రాల్లో ఈ పరిస్థితి మారాలి. నాయకులు మార్చాలి. యుద్ధ ప్రాతిపదికన చదువుల మీద నిర్ణయాలు తీసుకొని, మెరుగైనవిద్యతో పాటు దానికి సంబంధించి ఉద్యోగ అవకాశాలు కూడా కల్పించాలి. అప్పుడే దేశమైన, రాష్ట్రమైన అభివృద్ధి పథంలో ముందుకెళ్తుంది. ఇప్పుడున్న యువతకు/విద్యార్థులకు కావలిసింది మూస పద్ధతితో కూడిన చదువులు కాదు. యువత తమను తాము మెరుగుపరచుకునే విధంగా, వాళ్ళు ఉద్యోగం చేయడమే కాదు, పరిశ్రమలు స్థాపించి మరో నలుగురికి ఉద్యోగం ఇచ్చేలా తయారు చేయాల్సిన బాధ్యత ప్రభుత్వం మీద ఎంతైనా ఉంది. అప్పుడే వలసలు, నిరుద్యోగిత, విదేశాలకు వెళ్ళే యువతను దేశ రాష్ట్రాల్లోనే ఉండే విధంగా చేయగలం. ఒక దేశ సామెత ప్రకారం "ఒక దేశం యొక్క నిజమైన సంపద, ఆ దేశ యువతే" అని అనడంలో ఎటువంటి సందేహం లేదు. మరి అలాంటి యువతను నిరుద్యోగులుగా, కూలీలుగా మార్చే ప్రభుత్వాలు మారాలి. రాజకీయ విధానాలు మారాలి. మన దేశ రాష్ట్ర రాజకీయాలు వారి భవిష్యత్తుకు గొడ్డలి లాంటిది కాకూడదు.

ఒక దేశం యొక్క నిజమైన పెట్టుబడి, ఆ దేశంలో గల విద్యమీద పెట్టడమే. ఒక ఇంజినీర్, ఒక డాక్టర్, ఒక న్యాయవాది, ఒక ఉపాధ్యాయుడు, ఒక పోలీసు, ఒక వ్యాపారవేత్త.. ఇలా అన్నింటికీ చదువుతో ముడిపడుంది. ఒక పోలీసు సక్రమంగా విధులు నిర్వహిస్తే, సమాజంలో దొంగతనాలు దోపిడిలు అన్యాయాలు తగ్గుముఖం పడతాయి. ఒక న్యాయవాది న్యాయం వైపు నిల్చి వాదిస్తే ధర్మం గెలుస్తుంది. ఒక డాక్టర్ అన్ని జాగ్రత్తలతో రోగిని పరీక్షించి వైద్యం చేస్తే, రోగి కోలుకుంటాడు. ఒక బి ఉపాధ్యాయుడు విద్యను, పరీక్షల్లో మార్కులు ర్యాంకులు సంపాదించే సాధనంగా కాకుండా.. విద్యార్థి అభివృద్దే, దేశ అభివృద్ధి అని తలచి భోదించినప్పుడే దేశ రాష్ట్ర ముఖచిత్రం మారుతుంది.

చదివే స్థాయిలో రిజర్వేషన్ ఉంచొచ్చు కానీ, ఉద్యోగాల ఎంపిక అర్హత విషయంలో రిజర్వేషన్ కు అంతా ప్రాముఖ్యత ఇవ్వాల్సిన అవసరం లేదు. అన్ని ఉద్యోగాల్లో కాకపోయినా, ఉన్నతస్థాయి. (ఆఫీసర్ స్థాయి) ఉద్యోగాల్లో రిజర్వేషన్ వీలైతే పూర్తిగా తొలగించే (వీలులేనప్పుడు క్రమక్రమంగా ఆఫీసర్ స్థాయి ఉద్యోగాల్లో రిజర్వేషన్ శాతం తగ్గించే) విధంగా చర్యలు తీసుకొని ప్రతిభకే పట్టం కడితే.. అప్పుడు నిజంగా అర్హత కలిగిన నిరుద్యోగులు మాత్రమే ఎంపిక అవుతారు. ఆవిధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. తద్వారా రాష్ట్రం అన్ని రంగాల్లో ముందుకెల్తుందనడంలో ఎలాంటి సందేహం లేదు. ఇవన్నీ జరగాలంటే తక్షణమే ప్రభుత్వము అవలంబిస్తున్న విద్యా విధానాలను ఎంతైనా మార్చాలి. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థుల శాతాన్ని పెంచాలి. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు కనీస వసతులు కల్పించాలి. ప్రైవేట్ పాఠశాలలను అదుపులో ఉంచి, మార్కులు ర్యాంకులు వెనుక పరిగెత్తే సంస్కృతిని మార్చాల్సిన అవసరం ఎంతైనా ఉంది. కొన్ని చోట్ల విద్యను వ్యాపారం చేసే ప్రైవేట్ వ్యక్తులను, సంస్థలను అదుపులో ఉంచేలా చర్యలు తీసుకోవాలి. విద్య అనేది తప్పకుండ ప్రభుత్వ పరిధిలో ఉంచాల్సిన అతి ముఖ్యమైన విషయం.

ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాల/కళాశాలలో నాణ్యమైన విద్యను భోధించే వైపుగా అడుగులేయాలి. పాఠశాల స్థాయి నుంచే విద్యార్ధికి వృత్తి విద్య కోర్సులతో పాటు, విద్యార్థి యొక్క ఇష్టం వైపుగా అడుగులేసే విధంగా ప్రోత్సహించాలి. తద్వారా విద్యార్థి చదువులు ముగిశాక, ఉద్యోగాలు వెతుక్కునే పరిస్థితి రాదు. విద్యార్థి చదువులో ఉండగానే వారు భవిష్యత్తులో ఏమి కావాలో, దానికి ఇప్పటినుండే ఏమి చేయాలో అనే ఒక స్పష్టమైన అవగాహన వస్తుంది. ఒక ప్రావీణ్యం కలిగిన ఇంజినీర్ బ్రిడ్జ్/ రహదారి నిర్మిస్తేనే అది కొన్ని సంవత్సరాలపాటు నిలుస్తుంది. అరకొర చదువులు చదివి, డిగ్రీలు సంపాదించి తద్వారా వారికి తెలిసిన రాజకీయ నాయకుల ద్వారా లేదా ఆర్థిక స్తోమత బాగుంటే, ఉద్యోగానికి కావల్సిన అర్హతలు లేకపోయిన డబ్బులు కట్టి, ఉద్యోగాలు కొనుక్కొని ఇంజినీర్లు, డాక్టర్లు, న్యాయవాదులు, ఉపాధ్యాయులు అయితే దేశం రాష్ట్రం అభివృద్ధి వైపు ప్రయాణించలేవు.

ప్రపంచంతో మన యువత పోటీ పడేలా ఎప్పటికప్పుడు, మన విద్య విధానాలను సమీక్షించుకుంటూ.. ఏమైనా మార్పులు చేర్పులు అవసరమైతే మన విద్య విధానాల్లో అవి అవలంబించి తద్వారా ప్రపంచానికి అవసరమయ్యే యువతను, నైపుణ్యాన్ని సాధించే దిశగా అడుగులేయాలి. ఎప్పటికప్పుడు విద్యార్థుల చేత సెమీనార్లు నిర్వహిస్తు, వారిని ప్రభుత్వ అభివృద్ధిలో భాగం చేస్తూ వారి నిర్ణయాలు పరిగణలోకి తీసుకోవాలి. గ్రామ మండల స్థాయిల్లో విద్యర్థులను భాగస్వామ్యం చేసి, వాళ్ళను వివిధ సేవా కార్యక్రమాల్లో పాల్గొనేలా చేయాలి. పాఠశాల స్థాయి నుండే వారికి సేవాగుణం అలవరచాలి. వ్యక్తిత్వ వికాసానికి సంబంధించిన ఒక ప్రత్యేక పాఠాన్ని ప్రవేశ పెట్టాలి. దానికోసం ఇప్పుడున్న ఉపాధ్యాయిని / ఉపాధ్యాయులను అన్నీ విధాలుగా ప్రోత్సహించి వాళ్ళను సన్నద్ధం అయ్యేలా చూడాలి. విద్యార్థి దశలోనే పిల్లలకు మానవతా విలువలు నేర్పించాలి. తద్వారా సమాజంలో జరిగే అత్యాచారాలు, ఆడవారి మీద దాడులు తగ్గుముఖం పడతాయి. ప్రభుత్వ పాఠశాల / కళాశాలల్లో పనిచేసే ఉపాధ్యాయుడు/ఉపాధ్యాయునులు వాళ్ళ సొంత బిడ్డల వలె విద్యార్థులకు భోదించి జాగ్రత్తలు తీసుకోవాలి. కొంతమంది కేవలం నెల జీతం అందుకొని, కేవలం విద్య అనేది పాఠ్యాంశ పుస్తకాలకే సంబంధించినది, మార్కులు ర్యాంకులకు సంబంధించినది అనే అభిప్రాయాన్ని వీడనాడలి. ఉపాధ్యాయులు భోదించిన విషయాలే విద్యార్థులకు అతి ముఖ్యం కనుక ఉపాధ్యాయుల్లో ఉన్న ఇలాంటి కొంతమంది కేవలం జీతం కోసం అనే ఆలోచన వీడనాడి ఒక దేశానికి అవసరమయ్యే విద్యార్థులను తయారు చేస్తున్నాం అని భావించాలి.

నేటితరం తల్లిదండ్రులు కూడా పిల్లల మీద ఒత్తిడి లేకుండా చేసి, వాళ్ళను వారి భవిష్యత్తుకు సంబంధించి స్వేచ్ఛగా నిర్ణయాలు తీసుకునే అవకాశం కల్పించాలి. మార్కులు ర్యాంకులు చుట్టూ పిల్లల విధ్యాభ్యాసాన్ని చూడకూడదు. వారు మానసికంగా ఎదిగేవిధంగా, సొంత నిర్ణయాలు. తీసుకునేలా. వాళ్ళకు వివిధ విషయాల పట్ల అవగాహన కలిపించే విధంగా చొరవ చూపాలి. చదువంటే కేవలం ఉద్యోగం తెచ్చుకొని తద్వారా సంపాదించే డబ్బు అనే 'భ్రమలోనుండి బయటకు వచ్చి చూడాలి. మన చదువులు, ఒకరు పెట్టిన కంపెనీలో ఉద్యోగం చేయడానికే కాదు... మన విద్యార్థులే'యువతే స్వతహాగా ఒక కంపెనీ పెట్టి నలుగురికి ఉద్యోగం ఇచ్చి ఉపాధి కలిగించేలా మన విధ్యావిధానాలు మార్చాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఆ విధంగా మన దేశ రాష్ట్ర యువతను ప్రోత్సహించాలి. మన దేశ యువత ఇక్కడే ఉండి, వివిధ సాఫ్ట్వేర్ సంస్థలను, కంపెనీలను, చిన్నతరహా మధ్యతరహా పరిశ్రమలను స్థాపించి విదేశీయులు సైతం మన కంపెనీల్లో పనిచేయడానికి, మన దేశం వైపు చూసే పరిస్థితి తీసుకురావాలి. మన దేశ రాష్ట్ర జ్ఞాన సంపద అయిన మన దేశ దేశ యువతను వేరే దేశాలకు పోకుండా, మన దేశ అభివృద్ధికే తోడ్పడేలా, వారికి ఇక్కడే మంచి అవకాశాలు కల్పించేలా ప్రభుత్వాలు చొరవ తీసుకోవాలి.

ప్రపంచంలో ఏదైనా కొత్త ఆవిష్కరణ జరిగిందంటే, ఇతర దేశాల వైపు చూసే మన దేశ ప్రజల పరిస్థితి మారాలంటే, మన దేశం రాష్ట్రంలో గల విద్యర్థులకు పాఠశాల స్థాయి నుండే వారికి ప్రయోగాలు, ఆవిష్కరణలు చేసేలా ప్రోత్సహించాలి. ప్రపంచ మార్కెట్ మనవైపు చూసేలా మన కొత్త ఆవిష్కరణలు జరగాలి. విద్యర్థులను శాస్త్రవేత్తలుగా ఎదిగేలా తద్వారా మానవాళికి ఉపయోగపడే ఆవిష్కరణలు చేసేలా పాఠశాల స్థాయి నుండే మొదలయ్యే విధంగా. తోడ్పాటు అందించాలి. ఈ విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటే మన భారతదేశాన్ని జ్ఞాన భారతంగా చూసే రోజులు కనిపిస్తాయి. ఈ విధంగా దేశం రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకుంటే, ప్రపంచ దేశాల ముందు భారతదేశం అగ్రగామిగా నిలుస్తుంది. అది నాణ్యమైన విద్యతోనే సాధ్యం అవుతుంది

చివరగా "అవసరం ఒక కొత్త ఆవిష్కరణకు ఎలా అయితే దారితీస్తుందో", "నాణ్యమైన విద్యవిధానం, ఉత్తమ విలువలు" ఒక దేశ భవిష్యత్తును మారుస్తాయి అని అనడంలో ఎటువంటి సందేహం లేదు.

By
కొన్నిపాటి రవి
ట్విట్టర్ ఐడి : @KPR_India

## ఆత్మకూరులో ఏర్పాటు చేయాల్సిన పరిశ్రమ తరలింపు అన్యాయం?

### (మొదటి పేజీ తరువాయి)

పుష్కలంగా ఉన్నాయి. అంతేకానీ ఇక్కడ ఆర్భాటంగా శంకుస్థాపన చేయబడి, ఆత్మకూరు అభివృద్ధి బాట పడుతుందని ఎంతో ఆశగా ఎదురు చూస్తున్న ఆత్మకూరు ప్రజానీకం నమ్మకాన్ని వమ్ము చేస్తూ మరియు తమకు ఉపాధి దొరుకుతుందని కోటి ఆశలతో ఎదురు చూస్తున్న యువత ఆశలపై నీళ్లు చల్లి, ఈ ప్రాంత అభివృద్ధిని సమాధి చేస్తూ, ఈ పరిశ్రమను బద్వేలు తరలించడం ఎంతో శోచనీయమన్నారు. 1600 కోట్ల రూపాయల పెట్టుబడులు, 2500 ల పై చిలుకు ప్రత్యక్ష ఉద్యోగాలు, ఐదు వేల పైచిలుకు పరోక్ష ఉద్యోగాలు, జామాయిల్ రైతులకు ఎంతో ఉపయోగకరమైన, ఈ పరిశ్రమ వస్తుందని, దీంతో పాటు అనుబంధ పరిశ్రమలు అనేకం వస్తాయని,ఈ ప్రాంతం అభివృద్ధి చెందుతుందని, ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయని ఎంతో ఆశగా ఎదురు చూస్తున్న ప్రజానీకానికి ప్రభుత్వం ఖచ్చితంగా సమాధానం చెప్పి తీరాలి. నెల్లూరు జిల్లాలో అత్యంత వెనకబడ్డ దశాబ్దాలుగా దగాకు గురి కాబడ్డ, ఆత్మకూరు నియోజకవర్గానికి ఇంతటి అన్యాయం చేయడం అత్యంత దారుణమైన విషయం. గతంలో ఇక్కడ శంకుస్థాపన చేయబడి, భూ సేకరణతో సహా, మౌలిక సదుపాయాలు కల్పించబడ్డ, ఈ పరిశ్రమను ఇక్కడే నెలకొల్పాలని, లేనిపక్షంలో దశాబ్దాలుగా దగాపడ్డ ఆత్మకూరు ప్రజల గొంతుకై అఖిల పక్షం ఆధ్వర్యంలో పోరాటం కొనసాగిస్తామని అఖిలపక్ష నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నియోజకవర్గ ఇంఛార్జ్ నలిశెట్టి శ్రీధర్, తెలుగుదేశం పార్టీ నాయకులు వెంకట్ సుబ్బానాయుడు, దావా పెంచల రావు, గౌస్ బాష, భారతీయ జనతాపార్టీ నాయకులు కరటంపాటి సుధాకర్, నలిశెట్టి శ్రీనివాసులు, సిపిఎం నాయకులు లక్ష్మీపతి, డేవిడ్ రాజు, కాంగ్రెస్ పార్టీ నాయకులు నాగ రాజా, జనవిజ్ఞాన వేదిక నాయకులు లక్కు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# సినిమా టిక్కెట్లపై ఏకాగ్రత ఎందుకు?

### జనసేన నాయకులు గంధంశెట్టి దినకర్ బాబు



**రైల్వేకోడూరు, (జనస్వరం) :** కడప జిల్లా రైల్వే కోడూరు జనసేనపార్టీ కార్యాలయంలో జనసేన నాయకులు గంధం శెట్టి దినకర్ బాబు కార్యకర్తలతో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో అనేక సమస్యలు రాష్ట్ర ప్రజలను ఉక్కిరిబిక్కిరి చేస్తున్నా%ా% వైసీపీ ప్రభుత్వం సినిమా టిక్కెట్ల పైన ఏకాగ్రత ఏర్పరుచుకోవడం దురదృష్టకరమైన విషయమని రైల్వే కోడూరు జనసేన పార్టీ నాయకులు గంధం శెట్టి దినకర్ బాబు విమర్శించారు. ప్రభుత్వం రాష్ట్ర సమస్యలైన రాజధాని, పోలవరం, నిత్యావసర ధరలు, పెట్రోల్ డీజిల్ ధరలు, నిరుద్యోగ సమస్య మొదలగు అనేక సమస్యలు ఉన్నా.. వీటన్నిటినీ కాదని ఏ మాత్రం ఉపయోగం లేని సినిమా టికెట్లు రేట్లు తగ్గించడం సమంజసం కాదన్నారు. పులివెందులలో ఆక్వా హబ్ ఏర్పరచడం సంతోషదాయకమైననూ, మొదటి నుండి వై.ఎస్.ఆర్ కుటుంబానికి వెన్నుదన్నుగా ఉన్న రైల్వేకోడూరు నియోజకవర్గానికి వైసీపీ ప్రభుత్వం ఏమి చేయకపోవడం అన్యాయమన్నారు. నాలుగు పర్యాయాలు శాసన సభ్యునిగా ఎన్నికైన ప్రస్తుత విప్ అయిన కొరముట్ల శ్రీనివాసులు అసెంబ్లీ సమావేశాలలో కనీసం రైల్వేకోడూరు సమస్యలపైన ఒక్కసారైనా స్పందించడం ప్రజలు చూడలేదన్నారు. ఒకవేళ ఆయన స్పందించి తెచ్చిన ఏ ఒక్క అభివృద్ధి పథకం ఏ మాత్రం ఈ ప్రాంతంలో కనిపించడం లేదన్నారు. ఇటీవల కురిసిన వర్షాలకు, రోడ్లపై గుంతలు నాసిరకంగా పూడ్చడం తప్ప ఇంకా ఏమీ చేయలేదని, అవి కూడా సరైన పద్ధతిలో పూర్తి చేయలేదన్నారు. కరెంటు చార్జీలు, బస్సు చార్జీలు, సిమెంట్ ధరలు ఆకాశాన్నంటుతున్నాయి. PMGAY పథకం కింద గత రెండేళ్లలో ఒక్క ఇల్లు నిర్మించి లేని వైసీపీ ప్రభుత్వం ఓటిఎస్ పేరుతో ప్రజలను మభ్యపెట్టాలని చూస్తున్నారని ఆరోపించారు. కనీసం మిగిలిన రెండున్నర సంవత్సర కాలంలో నైనా ప్రభుత్వం అభివృద్ధి పథంలో పయనిస్తుందని ఆశిస్తున్నామని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో హరి, అనంత రాయలు, మాదం సుబ్రహ్మణ్యం, మధు, మణి తదితరులు పాల్గొన్నారు.

(మొదటి పేజీ తరువాయి)

## ప్రైమరీ హెల్త్ సెంటర్‌లో సదుపాయాలు కల్పించాలి



కొంత వరకూ ప్రజలకు వైద్యం అందేదని, ఇప్పుడు ఈ పీహెచ్‌సీ ల ను ప్రభుత్వాధీనంలో తీసుకున్నప్పుడు నుండి కనీసం వ్యాధి నిర్ధారణ రక్త నమూనా పరీక్షలు చేసుకోవడానికి వీలు కల్పించే కుండా, కేవలం ఒకే ఒక డాక్టర్‌తో నరవ పీహెచ్‌సీని నడుపుతున్నారని, క్లీనింగ్ చేయ డానికి కూడా అక్కడ స్టాఫ్ లేరని, డాక్టర్ అన్ని చూసుకుం టున్నారని, పూర్వం రోజుకి 90 మంది పేషెంట్లు వచ్చి ట్రీట్మెంట్ అందుకునే వారిని, ఇప్పుడు సదుపాయాలు లేకపోవడం వలన ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని, వెంటనే ప్రభుత్వ అధికారులు స్పందించి యుద్ధ ప్రాతిపదికన నరవ పీహెచ్‌సీలో సదుపాయాలు ఏర్పాటు చేయమని కోరడం జరిగింది.

## సొంత నిధులతో రోడ్లు వేసుకున్న అరవపాలెం గ్రామ జనసైనికులు



**రాజోలు, (జనస్వరం) :** అరవపాలెం గ్రామంలో రోడ్లు అధ్వానంగా ఉండడంతో ప్రభుత్వంపై గ్రామస్తులు, జనసైనికులు మండిపడ్డారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొన్నేళ్లుగా అధికారులకు మొరపెట్టుకున్నా స్పందించక పోవడంతో జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఆదేశాలతో స్వయంగా రంగంలోకి దిగిన జనసైనికులు. అరవ పాలెం నుండి చింతలపల్లి రోడ్డు అధ్వానంగా మారడంతో సొంత ఖర్చులతో చందాలు వేసుకుని రోడ్లు చదును చేశారు. ఈ కార్యక్రమంలో జనసైనికులు, గ్రామస్తు లు, రైతులు పాల్గొనడం జరిగింది.

రాజకీయ, ప్రజా సంఘ నాయకుల

# ముందస్తు అరెస్టులు సరికావు?

### అరకు జనసేన నాయకులు సాయిబాబా



**అరకు, (జనస్వరం) :** ఐటీడీఏలో బుధవారం పాలక వర్గ సమావేశంలో రాజకీయ, ప్రజా సంఘాల, ఉద్యమకారుల గొంతు నొక్కే దిశగా ఈ రాష్ట్ర ప్రభుత్వం ముందస్తు అరెస్టులు చేయడం సిగ్గుచేటని జనసేన పార్టీ నాయకులు సాయిబాబా, దురియా, సన్యాసిరావు ప్రభుత్వంపై ధ్వజమెత్తరు. గురువారం జన సైనికులతో సమావేశమై ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అక్రమ అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరని, ప్రజా సమస్యల మీద నిత్యం పని చేస్తున్నటువంటి ప్రజా సంఘ ఉద్యమకారులను అరెస్టులు చేస్తూ నిర్బంధించడం సరైన పద్ధతి కాదని ఇప్పటికైనా ప్రభుత్వం తీరు మార్చుకోవాలని, గిరిజన సమస్యలు పరిష్కరించేందుకు ముందుకు రాని చేతకాని జగన్ ప్రభుత్వం రోజు రోజుకి ఉద్యమకారులను అరెస్టులతో గిరిజన ప్రజా సంఘాల పోరాటాలకును అణిచి వేస్తుంది. ఇటువంటి అణిచివేసే ధోరణి ప్రభుత్వం విడనాడాలని, లేనిపక్షంలో రానున్న ఎన్నికల్లో బుద్ధి చెప్పే రోజులు కోసం వైయస్సార్ ప్రభుత్వం ఎదురు చూడకా తప్పదని ఈ సందర్భంగా జనసేన పార్టీ ప్రభుత్వానికి సూచిస్తుంది. రాష్ట్ర ప్రభుత్వము గిరిజన ప్రాంతంలో ఉన్న చట్టాలను పటిష్టంగా అమలు చేయక, చట్టాలను తూట్లు పొడుస్తుంటే చట్టాలను కాపాడుకునే లక్ష్యంతో ప్రభుత్వానికి నిరసనల ద్వారా శాంతియుతంగా పోరాడుతున్న ప్రజా సంఘ నాయకులను ఎక్కడ దొరికితే అక్కడ అన్నట్టుగా ముందస్తు అరెస్ట్ చేయడం పట్ల జనసేన పార్టీ విశాఖ మన్యం ప్రాంతం తరపున తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. ఇప్పటికైనా గిరిజనుల చట్టాలను, హక్కులను కాపాడాలంటూ ఈ సందర్భంగా ప్రభుత్వానికి తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసైనికులు తదితరులు పాల్గొన్నారు.

## నారీస్వరం

# రాజకీయ తెరపై "చలనచిత్రం"

**జనస్వరం పాఠకులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు**

రోజులు గడిచి నెలలు మారాయి సంవత్సరం మారింది. కానీ, మారని మన రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయం చలనచిత్ర పరిశ్రమ ఎదుర్కొంటున్న సంక్షోభంపై – "నారీ స్వరం"

115 ఏళ్ల చరిత్ర కలిగిన తెలుగు చలనచిత్ర పరిశ్రమ ఏనాడూ ఎదుర్కోని సంకట స్థితిని నేడు ఎదుర్కొంటుంది. మన పెద్దలు ఏం చెప్పినా దానికి ఒక అర్థం పరమార్థం ఉంటుంది. "అత్త మీద కోపం దుత్త మీద చూపించినట్లు" అనే మాట ఆంధ్ర రాష్ట్ర ప్రభుత్వ తీరుకి అతికినట్లు సరిపోతుంది.

ప్రపంచస్థాయి కీర్తి ప్రతిష్టలు సొంతం చేసుకుంటున్న మన తెలుగు చలన చిత్ర పరిశ్రమ ప్రతిష్ట సొంత రాష్ట్రంలో ముసురుకున్న రాజకీయ నీలి నీడ పీడలా దాపురించి మసకబారి పోతుంది. చిత్ర పరిశ్రమ అంటేనే రంగుల వినోద ప్రపంచం. కానీ రంగులు మార్చే రాజకీయ తెరపై నిలువెల్లా మోసపోయి నిస్తేజంగా నిలబడి పోయింది. రాజకీయానికి సినిమా రంగానికి పొత్తు లేదు, పోలిక లేదు, సంబంధం లేదు కానీ కారణాలు లేని కదనం మొదలయింది. ఆదాయం అందించే పరిశ్రమపై అజమాయిషీ చేయాలన్న ఆలోచనకు రూపం ఏపీ ప్రభుత్వ జివో నెంబర్ 35. సినిమా టికెట్లను ఆన్లైన్ పద్ధతిలో విక్రయించాలి, ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే టికెట్లు విక్రయాలు జరగాలి ఇది ఏ పి ప్రభుత్వ జివో నం.35 సారాంశం. ప్రయోజనం లేని సమస్య కాస్తా సామాన్యునికి వినోదాన్ని చేరువ చేయాలనే సాకుగా మారిపోయింది.

నలుమూలల విశ్వ ఖ్యాతిని చాటుతున్న సమయంలో ఒంటి పోకడ నిర్ణయాలతో తెలుగు చలనచిత్ర పరిశ్రమను కష్టాల పాలు చేస్తూ కుటిల రాజకీయం చేస్తున్నారు. వ్యక్తుల మీద కోపం వ్యవస్థల మీద ద్వేషంగా మార్చుకొని కళాకారుల జీవితాలను కష్టాల్లోకి నెట్టుతున్నారు. ఒక సినిమా తీయాలంటే తెర మీద నటీనటులు ముఖ్య భూమికలు పోషించినా తెర వెనుక టెక్నీషియన్లు మొత్తం 24 విభాగాల్లో వేల మంది ఉపాధి పొందుతారు. చలనచిత్ర పరిశ్రమ అంటే ఎన్నో వేల కుటుంబాల జీవనోపాధి అని మరువకూడదు. నాడు మద్రాసు నుండి తెలుగు చలన చిత్ర పరిశ్రమ భాగ్యనగరానికి తరలి రావటానికి ఎందరో మహానుభావులు కృషి మరియు ఆనాటి ప్రభుత్వాలు ఇచ్చిన సహాయ సహకారాల వల్ల సాధ్యమయ్యింది. దేశ వ్యాప్తంగా ఎక్కువ సినిమా హాళ్లను కలిగి ఉన్న రాష్ట్రం మనది. నేడు తక్కువ ధరల టికెట్ల విక్రయంతో పాటు తనిఖీలు నిర్వహించటం వల్ల దాదాపు 300 సినిమా హాళ్లు మూతపడ్డాయి. సామాన్యులకు వినోదాన్ని అందుబాటులోకి తేవాలి అని ప్రభుత్వం చెపుతున్నా అది వాస్తవానికి దూరంగా ఉంది.

అసలు రాష్ట్రంలో సమస్యలే లేనట్టు, రాష్ట్రాన్ని వేధిస్తున్న ఎన్నో సమస్యలను విడిచిపెట్టి మంత్రులు ప్రజా ప్రతినిధులు సామాన్యునికి అవసరం కాని సినిమా టికెట్లు విషయం లో చర్చలు చేస్తున్నారు. నిత్యావసరాల ధరలు, విద్యుత్తు చార్జీల పెంపు, ట్రూ అప్ చార్జీల పేరిట అదనపు వసూళ్లు, ఆర్టీసీ 50% చార్జీల పెంపు, ఇవన్నీ నిరుపేద, మధ్యతరగతి కుటుంబాలపై చూపి స్తున్న ప్రభావం, భారం కనపడదు.

పరిశ్రమలు వెనక్కి పోతున్నాయి, ప్రత్యేక హోదా విషయం మర్చిపోయారు. విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కును పరాయి పరం చేస్తుంటే కనీసం ప్రశ్నించరు. రోడ్లు బాగు చేయరు రవాణా సౌకర్యాలు మెరుగుపరచరు. రాబడికి మించి రుణాలు చేస్తూ, ఉచితాలు పంచేందుకు తిప్పలు పడుతున్నారు. సమస్యలు పట్టించుకోరు, సమస్యలపై ప్రశ్నిస్తే సహించలేక వ్యక్తిగత దూషణలు ఇదే రాజకీయంగా మారిపోయింది. విలువలు మరిచి విచక్షణ కోల్పోయి పలికే నోటికి అదుపు ఉండదు. మాటకు పొదుపు ఉండదు. సామాన్యుని నిత్యావసరాల ధరలు నియంత్రించలేని ప్రభుత్వం వినోదాన్ని అందించేందుకు విస్తృతంగా ప్రయత్నాలు చేస్తుంది.

విపత్తుల్లో, ఆపదల్లో సామాన్యులను విస్మరించిన ప్రభుత్వం వినోదం అందించటానికి పెద్ద పీట వేస్తుంది. ప్రకృతి ప్రకోపాలతో ప్రజలు అవస్థలుకు గురైతే పట్టని ప్రభుత్వం కళారంగంపై కక్ష్య కట్టి వ్యవహరిస్తోంది. పరిష్కారం లేని సమస్య ఉండదు ప్రభుత్వం పట్టు వీడాలి, కళారంగానికి ప్రాధాన్యత కల్పించాలి. అటు సినీ రంగ పెద్దలు, ఇటు ప్రభుత్వం చొరవ చూపి సమస్య పరిష్కారానికి ప్రయత్నం చేయాలి.

**– కృప, జ్యోతి, రేణు**

# "జనంకోసం - జనసేన"లో పాడేరు జనసేన నాయకులు



**పాడేరు, (జనస్వరం) :** విశాఖ జిల్లా జనసేన పార్టీ పాడేరు నియోజకవర్గం జి. మాడుగుల మండలం, కొరపల్లి పంచాయితీ, రూడుబ యలు, గ్రామంలో "జనంకోసం జనసేన" అనే నినాదంతో. డా. వంపురూ గంగులయ్యగారి ఆదేశాలు మేరకు గ్రామంలో ప్రజలు మంచి నీరు సదుపాయం లేక అల్లాడిపోతున్నారు. కలుషిత వాటర్ తాగి అనారోగ్యానికి గురు అవ్వుతున్నారు. అలాగే గ్రామంలో రోడ్ సదు పాయం కూడా లేదు గ్రామంలో, గర్భిణీ స్త్రీలు, అలాగే గ్రామంలో ఒక పాము కాటువేసిన తక్షణమే అంబులెన్స్ గ్రామంలోకి రాలేక రోడ్స్ లేక చాలా దిగ్బంతికి గురి అవుతున్నారన్నారు. అలాగే గ్రామంలో పిల్లలు చదువుకోవడానికి కనీసం అంగనివాడి సెంటర్స్ కూడా లేవని అన్నారు. వైసీపీ గవర్నమెంట్ తక్షణమే స్పం దించి బాధితులకు అండగా ఉండి న్యాయం చేయాలని జనసేన పార్టీ ద్వారా డిమాండ్ చేస్తున్నామన్నారు. అలాగే బాధితులకు ఆ గ్రామస్తు లకు పెద్దలకు అందరికి న్యాయం జరిగే వరకు అండగా ఉంటామని జనసేన పార్టీ అండగా ఉంటాదని భరోసా ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ పాడేరు జి. మాడుగుల మండల నాయకులు మసాడి. సిం హాచలం, మాజీ ఎంపీటీసీ, అలాగే పాడేరు జనసేన పార్టీ మండల ప్రెసిడెంట్ నందోలి మురళి క్రిష్ణ, పి. ప్రసాద్ అలాగే రాజు, చంద్ర, జనసేన పార్టీ కాకినాడ రూరల్ జనసేన పార్టీ క్రియాశీలక సభ్యుడు.అనిల్ కుమార్ వెంకట రమణ ఎస్ఎఫ్ఐ అలాగే గ్రామస్తులు, రాజా రావు, లక్ష్మయ్య, బొజ్జయ్య, కొండబాబు, చిన్న చిన్న బంగారయ్య, పి.సింహాచలం, అప్పన్న, చిన్నతల్లి, గ్రామంలో పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## కిడ్నీ ప్రభావిత ప్రాంతాల్లో దాసరి రాజు పర్యటన



**శ్రీకాకుళం, (జనస్వరం) :** ఇచ్ఛాపురం నియోజకవర్గ కవిటి మండ లంలో కిడ్నీ ప్రభావిత ప్రాంతాలలో ఇచ్ఛాపురం నియోజకవర్గ సమన్వయకర్త దాసరి రాజు పర్యటించారు. కిడ్నీ వ్యాధిగ్రస్తులు దాసరి రాజు వారి ఎదుట తమ గోడును వినిపించారు సోంపేట కవిటి సెం టర్లో పడకలు ఖాళీ లేక సుదూర ప్రాంతాల్లోకి వెళ్ళలేక ఇబ్బంది ఎదు ర్కొంటున్నామని అలాగే సోంపేట కవిటి డయాలసిస్ సెంటర్లో పడక లు పెంచేటట్లు చూడాలని వారు కోరారు. మూడు నెలలకోసారి కిడ్నీ టెస్ట్ లు చేసేలాగా చూడాలని రాజు దగ్గర తెలిపారు. రాజు మాట్లా డుతూ త్వరలో ఈ సమస్యలపై కలెక్టర్‌తో కలసి సమస్య పరి ష్కారం అయ్యేటట్లు చూస్తాం అని తెలిపారు.

## ఏఎన్ఎం, ఆశావర్కర్లకు ఘన సన్మానం



**గన్నవరం, (జనస్వరం) :** కృష్ణా జిల్లా గన్నవరం నియోజకవర్గం నిడ మానూరు గ్రామంలో కరోనా మహమ్మారి నుండి తమ జీవితాలను పణంగా పెట్టి వ్యాక్సిన్ వేయటంలో ప్రధాన పాత్ర పోషించిన ఆశా వర్కర్లకు, ఏఎన్ఎంలకు జనసేన పార్టీ తరపున గుంటుపల్లి హర్ష ఆధ్వర్యంలో కృష్ణా జిల్లా జనసేనపార్టీ అధ్యక్షులు బండ్రెడ్డి రామకృష్ణ చేతుల మీదుగా పార్టీ షీల్డ్స్, నూతన వస్త్రాలు, సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి గంధం గోవర్ధన్, బండ్రెడ్డి రవి, చీమట రవి వర్మ, పాశం నాగబాబు, లంకే సురేష్, జన సైనికులు, వీరమహిళలు పాల్గొన్నారు.

## మాండవ్య నదిపై వంతెన నిర్మించాలి

### కలెక్టర్‌కి వినతిపత్రం



**రాజంపేట, (జనస్వరం) :** కడప కలెక్టరేట్ ఎదురుగా సోమవారం 10 గంటల నుండి రాజ ంపేట జనసేన సైని కులు దీక్ష చేయడం జరిగింది. వారు మాట్లాడుతూ రాజ ంపేట నియోజకవర్గం వీరబల్లి మండ లం గడికోట పంచాయితీ 12 గ్రామాలకు వరదలు వస్తే రహదారి లేక ఇబ్బందులకు గురవుతున్న సందర్భంగా మాండవ్య నదిపై వం తెన నిర్మించి ఆ గ్రామల ప్రజలకు న్యాయం చేయాలని దీక్ష చేసి ప్రభుత్వంపై లోపాలను ఎత్తి చూపి కలెక్టర్‌కి నివేదిక ఇవ్వడం జరిగింది.

ఈ కార్యక్రమంలో రాజంపేట నియోజకవర్గ మండల నాయకులు రామ శ్రీనివాసులు, పవన్ కుమార్, కొట్టే వెంకట రాజేష్, హరి రాయల్, కొత్తూరు వీరయ్య ఆచారి, జనసైనికులు పాల్గొని విజయవంతం చేశారు.

## నూతన సంవత్సర క్యాలండర్ ను ఆవిష్కరణ



**బనగానపల్లె, (జనస్వరం) :** పట్టణంలో గురువారం జనసేన పార్టీ నూతన సంవత్సర క్యాలెండర్ లు జనసేన పార్టీ నాయకులు భాస్కర్ యాగంటి, బసవే శ్వర రైతు సంఘం అధ్యక్షులు మూలా రెడ్డి, మాల మహానాడు రాష్ట్ర ఉపాధ్యక్షుడు సుబ్బరాయుడు ఆధ్వర్యంలో క్యాలెండర్ లు ఆవిష్కరిం చారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ నాయకులు భాస్కర్ మాట్లాడుతూ రెండు సంవత్సరాల నుంచి కరోనాతో ప్రజలు ఇబ్బం దులకు గురయ్యా రని కొత్త సంవత్సరం నుండి అంతా మంచే జరగాలని కోరుకుంటున్నా న్నారు. రైతు సంఘం నాయకులు మూలారెడ్డి మాట్లా డుతూ కొత్త సంవత్సరం నుండి రైతులకు అంతా మంచే జరగాలన్నారు. మాల మహానాడు రాష్ట్ర ఉపాధ్యక్షులు సుబ్బారాయుడు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల గురించి జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ అండగా నిలబడుతున్నారని రాష్ట్రంలో సమస్యలు ఎక్క దున్నా ముందుకు వచ్చి నిలబడుతున్నారని వారికి మా లాంటి ప్రజా సంఘాల నాయకులు మద్దతు ఉంటుందని ప్రజా సమస్యలను తీర్చడంలో ముందు ఉన్న వారి కి మద్దతు ఎప్పుడూ ఉంటుందని కొత్త సంవత్సరం అందరికీ మంచి జర గాలని కోరుకుంటున్నానన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయ కులు పృథ్వీ, మహబూబ్, కాసిం, అజిత్ రెడ్డి, కులాయి, రామ్మో హన్ జనసైనికులు విక్రమ్, జనార్ధన్, లోకేష్, ప్రశాంత్, ప్రసాద్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## జనసేన వీరమహిళ కుటుంబానికి ఆర్థిక సాయం



**రాజంపేట, (జనస్వరం) :** కడప జిల్లా రాజంపేట నియోజకవర్గం నందలూరు మండలం ఆడపూర్ లో పంచా యతి ఎన్నికలలో సర్పంచ్ గా జనసేన పార్టీ తరపున పోటీ చేసిన వీరమహిళ కొడుకుకి ఆరోగ్యం బాగ లేక ఆపరేషన్ ఖర్చులకి ఇబ్బంది పడుతున్నారు అని మస్తాన్ రాయల్ TeamNandalurJanasena నాయకులకి తెలియజే యడంతో వెంటనే వెళ్ళి స్వయంగా వారి సమస్యను తెలుసుకున్నారు. TeamNandalur Janasena నాయకుల సహాయంతో తొలి విడతగా వారికి 12వేలు ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జనసేన కార్యకర్తలకు, ప్రజలకు ఏ ఆపద వచ్చిన జనసేన పార్టీ అండగా ఉంటుందని అన్నారు.

ఈ సందర్భంగా ఆర్థిక సాయం చేసిన వారికి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో ఆడ పూరు శ్రీకాంత్, అనీల్, బాలు, లక్ష్మి నారాయణ, మండెం రాము, టం గుటూరు ఈశ్వర్, కళ్యాణ్, అరుణ్ పాండ్య, ఎర్రిపాపల్లిసుబ్బు, సుబ్రమ ణ్యం, మారుతీ, నాగఆర్య, నందూ, నందిమాయపల్లి ప్రశాంత్, కుమ్మర పల్లి సాయి, ప్రకాష్, తిప్పాయపల్లి ప్రశాంత్, మంకు వెంకటేష్, ఉపే ంద్ర, గురివిగారి వాసు తదితరులు పాల్గొన్నారు.

## చింతల వద్ద ఉన్న టిడ్కో గృహాలను పరిశీలన



**ఒంగోలు, (జనస్వరం) :** ప్రకాశం జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు షేక్ రియాజ్ ఆదేశాలు మేరకు ఒంగోలు నియోజకవర్గంలోని అల్లూరు పంచాయితీ చింతల వద్ద టిడ్కో గృహాలను జనసేన పార్టీ వీర మహిళ విభాగం ఆధ్వర్యంలో పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రకాశం జిల్లా జనసేన పార్టీ సంయుక్త కార్యదర్శి అరుణ రాయపాటి మాట్లాడుతూ గత ప్రభుత్వం హయాంలో గృహాలు ఇవ్వడం జరిగిందని ఇప్పటివరకు వాళ్ళ కు ఇల్లు ఇవ్వలేదని ఇంకా ఇల్లు పూర్తి కాలేదు అని ఇప్పటికీ లబ్ధిదారు లకు ఎటువంటి భరోసా ఏ ఒక్క అధికారి కూడా ఇవ్వలేదని ప్రతీ రోజు లబ్ధిదారులు ఆఫీస్ చుట్టూ అధికారులు చుట్టూ తిరుగుతున్నారని, ఇప్పుడు ఈ టిడ్కో ఇల్లు చూస్తే ఏ ఒక్క ఇల్లు కూడా నివాసానికి యోగ్యం గా లేవని ప్రభుత్వాలు కోట్లరూపాయలు ప్రభుత్వ ధనాన్ని వెచ్చించి 90 శాతం పూర్తి చేశారు. కానీ నిరాశ్రయులుగా ఉన్నవారికి ఆశ్రమం ఇవ్వ లేక పోయింది. జగన్మోహన్ రెడ్డి ఒక్క రూపాయికే ఇల్లు ఇస్తామని చెప్పి పూర్తి అయిన ఇళ్ళు ను ఇవ్వడం ఎందుకు ఆలస్యం? వైసీపీ, టీడీపీ నేత లు ఒకరిపై ఒకరు ఆరోపణలు చేసుకోవడం తప్ప అభివృద్ధి కార్యక్ర మాలు చేయడం లేదని, ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలి అని జనసేన పార్టీ తరుపున తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఇప్పటికీ అయిన లబ్ధిదారులకు ఇవ్వకపోతే ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని హెచ్చరిం చారు. అలాగే వీర మహిళ ప్రమీల మాట్లాడుతూ పేద ప్రజలకు వెంటనే గృహాలను పూర్తి చేసి అందజేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో జనసేన పార్టీ తరుపున పోరాటం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్ర మంలో ప్రకాశం జిల్లా జనసేన పార్టీ ఉపాధ్యక్షులు చిట్టెం ప్రసాద్, ప్రకాశం జిల్లా జనసేన పార్టీ కార్యదర్శులు కళ్యాణ్ ముత్యాల, రాయని రమేష్, జనసేన పార్టీ రాష్ట్ర మత్స్యకార విభాగం కార్యదర్శి రాజు, కొత్త పట్నం మండలం ప్రెసిడెంట్ జానకి రామ్ మరియు జనసేన నాయ కులు తోట శబరి, సుధాకర్ చంగలశెట్టి, నరేంద్ర పోకల, బొందిల మధు, తిరుమలశెట్టి నాని, భూపతి రమేష్, మాల్యాద్రి నాయుడు, పెర్న మిట్ట శ్రీనివాస్, హేమంత్ గంట, శ్రీనాథ్, సాయి కుమార్, జల్లిపల్లి వసంత్, జనసేన వీర మహిళలు కోసూరి శిరీష, ప్రమీల, కోమలి, ఉష, ఆకుపాటి ఉష, వాసుకి తదితరులు పాల్గొన్నారు.

# వృద్ధ దంపతులకు నిత్యావసర సరుకుల అందజేత

**చంద్రగిరి, (జనస్వరం) :** చంద్రగిరి నియోజకవర్గం, తిరుపతి రూరల్ మండలం, మంగళం పంచాయతీ, గిరిప్రసాధ్ కాలానికి చెందిన అలిమేలు, దంపతులు కటిక పేదరికంలో జీవనం సాగిస్తుండగా, క్రింతం కురిసిన భారీ వర్షాలకు ఇంటి పైకప్పు మొత్తం కోల్పోయి నిరాశ్రయులయ్యారు. అందులో ఇద్దరు వృద్ధులు, ఆయనకు అంగవైకల్యం మరియు ఉన్న ఒక్క కుమారుడికి మతిస్థిమితం బాగలేకపోవడం బాధాకరం. వీరికి మూడు నెలలు సరిపడ బియ్యం బస్తాలు, ముడి సరుకులను అందజేయడం జరిగింది. అర్హులైనప్పటికి ప్రభుత్వం నుండి రావాల్సిన పింఛను అందకపోవడంతో వారికి అండగా ఉండి వారి తరపున స్థానిక ప్రభుత్వ అధికారులతో మాట్లాడి లబ్ధి పొందే




చేస్తానని నియోజకవర్గ నాయకులు దేవర మనోహర బరోసా కల్పించారు. అదేవిధంగా ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి వివేక్ బాబు మాట్లాడుతూ అర్హులైనప్పటికి వారికి పింఛను అందకపోవడం ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని చూపుతుందని, వారికి తక్షణమే న్యాయం చేకురేల చర్యలు తీసుకోవాలని కోరారు. అలానే కటిక పేదరికంలో ఉన్న ఆ కుటుంబాన్ని ఎవరైనా దాతలు ఆదుకోవాల్సి నదిగా ఆకాంక్షించారు. వారికి ప్రస్తుతానికి ఉండటానికి నివాసాన్ని ఏర్పాటు చేశారు. రాష్ట్ర అధికార ప్రతినిధి వివేక్ బాబు, రాష్ట్ర కార్యదర్శి ఆకేపాటి సుభా షిణి, జిల్లా కార్యదర్శి చంద్రగిరి నాయకులు దేవరామనోహర్ ఇతర జనసైనికులు పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాద బాధితులకు ఆర్థిక సాయం



**మాడుగుల, (జనస్వరం) :** మాడుగుల నియోజకవర్గం చిడికాడ మండలంలో అడవి అగ్రహారం గ్రామంలో అగ్ని ప్రమాదంలో నష్టపోయిన కోన సింహాచలం, నమ్మి రాములు బాధిత కుటుంబాలకు జనసేన నేతలు ఆర్థిక సాయం అందించారు. బాధిత కుటుంబాలకు వాకపల్లి గ్రామానికి చెందిన జనసేన పార్టీ నాయకులు గుమ్మడి శ్రీరామ్ 25కేజీల బియ్యం, 5000 రూపాయలు సాయం అందించారు. ఈ కార్యక్రమంలో మాడుగుల నియోజకవర్గం పట్టణ జనసేన పార్టీ అధ్యక్షులు రొబ్బా మహేష్, గండెం రాంబాబులు, జనసేన కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గడికోట పంచాయతీ బ్రిడ్జి కోసం రాజంపేట జనసేన నాయకులు ధర్నా



**రాజంపేట, (జనస్వరం) :** కడప జిల్లా రాజంపేట నియోజకవర్గం పరిధిలోని వీరబల్లి మండలం, గడికోట పంచాయతీకి చెందిన బ్రిడ్జి నిర్మాణం లేకపోవడం వలన దాదాపు 12 గ్రామాలు, 2000 కుటుంబాలు బ్రిడ్జి నిర్మాణం లేక అష్టకష్టాలు పడుతున్నారు. ఈ బ్రిడ్జి నిర్మాణం కోసం గడికోట ప్రజల తరుపున పోరాటం చేయటానికా వచ్చిన ఏకైక పార్టీ జనసేన అని అన్నారు. గడికోట బ్రిడ్జి కోసం కడప జిల్లా కలెక్టరెట్ వద్ద హరిరాయల్ ఆధ్వర్యంలో జనసేనపార్టీ ధర్నా చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో రామ శ్రీనివాసులు, రాజంపేట నియోజకవర్గ జనసేన నాయకులు, జనసైనికులు, గ్రామాల ప్రజలు ఈ ధర్నా లో పాల్గొన్నారు.

## అనారోగ్యంతో బాధపడుతున్న వ్యక్తికి ఆర్థిక సాయం



**పెందుర్తి, (జనస్వరం) :** నియోజకవర్గంలోని 94 వార్డ్, పురుషోత్తపురం గ్రామంలో బొబ్బిలి శంకర్ గుండె సంబంధిత వ్యాధితో బాధపడుతున్నారని గ్రామ పెద్దలు జనసేన పార్టీ నాయకులు ఉరిటి లక్కీ గోవింద్ దృష్టికి తీసుకురావడం జరిగింది. జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ స్ఫూర్తితో వెంటనే స్పందించి జనసేన పార్టీ నాయకులు ఉరిటి లక్కీ గోవింద్ వీరమహిళ ఉరిటి లీలాదేవి 10000 రూపాయల ఆర్థిక సహాయం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పెందుర్తి నియోజకవర్గ నాయకులు బలగ వైకుంఠరావు, 94 వార్డ్ జనసైనికులు ఏర్ని రాజు, శేఖర్, కళ్యాణ్, సింహాచలం, సూరిబాబు, గోపాల్, చందు, నవీన్, తరుణ్, శ్రావణ్, చక్రి, కరెంట్. గోపాల్, డి. ఈశ్వర్ రావు, బంగరిరాజు, శ్రీను, కృష్ణ, ఈ. ఈశ్వర్ రావు జనసైనికులు వీర మహిళలు పాల్గొనడం జరిగింది.

### చెరుకు రైతుల బకాయిలు చెల్లించాలని

## జనసేనపార్టీ ఆధ్వర్యంలో నిరాహార దీక్ష



**విజయనగరం, (జనస్వరం) :** విజయనగరం జిల్లా సీతానగరం మండలం లచ్చయ్యపేట షుగర్ ఫ్యాక్టరీ చెరుకు రైతులకు, కార్మికులకు బకాయిలు చెల్లించాలంటూ జనసేనపార్టీ ఆధ్వర్యంలో బొబ్బిలి రైల్వేస్టేషన్ జంక్షన్ దగ్గర నిరాహారదీక్ష చేపట్టారు. ఎన్‌సీఎస్ షుగర్ ఫ్యాక్టరీ యాజమాన్యం బకాయిలు చెల్లించకుండా రైతులను, కార్మికులను ఇబ్బంది పెడుతున్నారు. ఎన్‌సీఎస్ షుగర్ ఫ్యాక్టరీ యాజమాన్యం చెల్లించాల్సిన చెరకు రైతుల బకాయిలను, ఫ్యాక్టరీ కార్మికుల 8 నెలల జీతాలను వైసీపీ ప్రభుత్వం జనవరి 10 లోపు చెల్లించి, పర్యావరణ పరిరక్షణకు విభిన్నంగా ఫ్యాక్టరీ నుంచి వ్యర్థాలను విడుదల చేసి కాలుష్యపూరిత గ్రామంగా మార్చేసిన కింతలవానిపేట గ్రామస్తులకు ఆరోగ్య భద్రత కల్పించి, ఫ్యాక్టరీని ప్రభుత్వమే నడపాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర కార్యదర్శి బాబు పాలూరు, జనసైనికులు బొబ్బిలిలో నిరాహార దీక్ష చేపట్టారు.

### మూసాపేట్ డివిజన్ జనసైనికుల ఆధ్వర్యంలో

## 100 మందికి దుప్పట్లు పంపిణీ



కూకట్ పల్లి, (జనస్వరం) : నూతన సంవత్సరం సందర్భంగా 100 మంది పేదలకి జనసేనపార్టీ కూకట్ పల్లి నియోజకవర్గం మూసాపేట్ డివిజన్ తరుపున జనసైనికుల ఆధ్వర్యంలో దుప్పట్లు, ఫుడ్ ప్యాకెట్స్ పంచడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొత్త సంవత్సరములో తెలుగు రాష్ట్రాల ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని జనసేన అధినేత శ్రీ పవన్ కళ్యాణ్ గారి సేవా స్ఫూర్తితో పేద ప్రజలకు దుప్పట్లు పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. రాబోయే రోజుల్లో మరింత సేవా కార్యక్రమాలు చేస్తూ, సమస్యల మీద పోరాటం చేస్తూ పవన్ కళ్యాణ్ గారి ఆశయాలను, జనసేన పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్తామని అని అన్నారు. ఈ కార్యక్రమంలో నాగేంద్ర, సూర్య, గోవర్ధన్, రాము, రతన్, తేజ, సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

## జనసేనతోనే ప్రజా సమస్యల పరిష్కారం

- జనసేన పార్టీ విశాఖ స్టీల్,రోడ్ల దుస్థితి,అకాల వర్షాల కారణంగా నష్టపోయిన రైతుల కోసం పోరాడింది
- వైసీపీ పార్టీకి కేవలం దోచుకోవడం... దాచుకోవడం మాత్రమే తెలుసు
- 8 జిల్లాలో నియోజకవర్గాల్లో మండల అధ్యక్షులను అధిష్టానం ప్రకటించింది
- విజయవాడలో 58 డివిజన్ల అధ్యక్షులను ప్రకటించాం
- 65 శాతం డివిజన్ అధ్యక్షులను యస్సి,ఎస్టీ బీసీ, మైనారిటీలకు కేటాయించాం
- ప్రజాసమస్యలపై అవగాహన ఉన్నవారిని డివిజన్ అధ్యక్షులుగా ఎన్నుకోవడం జరిగింది
- వంగవీటి రాధా నిస్వార్థ నాయకుడు, పేదలకు అండగా నిలబడే వ్యక్తి, మచ్చలేని నేత
- రాధాపై రెక్కీ నిర్వహించడాన్ని ప్రభుత్వం చాలా సీరియస్‌గా పరిగణలోకి తీసుకోవాలి





**విజయవాడ, (జనస్వరం) :** జనసేన పార్టీ పశ్చిమ నియోజకవర్గ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నగర అధ్యక్షులు రాష్ట్ర అధికార ప్రతినిధి పోతిన వెంకట మహేష్ మాట్లాడుతూ జనసేన పార్టీ ప్రజాసమస్యలపై పోరాడిందని, విశాఖ స్టీల్, రోడ్ల దుస్థితి, అకాల వర్షాల కారణంగా నష్టపోయిన రైతుల కోసం పోరాడిందని, 2022లో కూడా ఇదే స్ఫూర్తితో ముందుకు సాగుతామని, వైసీపీ పార్టీకి కేవలం దోచుకోవడం...దాచుకోవడం మాత్రమే తెలుసని, ఆంధ్రప్రదేశ్ ఏకైక రాజధానిగా అమరావతి కోసం జనసేన కట్టుబడి ఉందని, రానున్న రోజుల్లో జనసేన అధికారంలోకి రావడం ఖాయంమని, జనసేన ఎపుడు ప్రజల పక్షాన ఉంటుందని, జనసేనకు క్షేత్రస్థాయిలో క్యాడర్ లేదని ప్రచారం చేస్తున్నారని, ఆ ప్రచారంలో ఎంత మాత్రం వాస్తవం లేదని, స్థానిక సంస్థల ఎన్నికలలో జనసేన తరపున పోటీ చేసేందుకు పోటీ పడ్డారని,పవన్ కళ్యాణ్ చూపించిన మార్గంలో నడిచేందుకు యువత సిద్దంగా ఉన్నారని, 8 జిల్లాలో నియోజకవర్గాల్లో మండల అధ్యక్షులను అధిష్టానం ప్రకటించిందని, జిల్లాల వారీగా వంద నియోజకవర్గాలలో పార్టీ నేతల నియామకం చేశారని, డబ్బు, మద్యం పంచకుండా నిజాయతీగా రాజకీయం చేస్తున్న ఏకైక నేత పవన్ కళ్యాణ్ అని, విజయవాడలో 58 డివిజన్ల అధ్యక్షులను ప్రకటించామని, 65 శాతం డివిజన్ అధ్యక్షులను ఎస్సి, ఎస్టీ, బీసీ, మైనారిటీలకు కేటాయించామని, 58 మంది అధ్యక్షులలో 25 మంది గ్రాడ్యుయేట్, పోస్టు గ్రాడ్యూయేట్ చేసిన వారు ఉన్నారని, జేబు దొంగలుకో, నేరచరిత్ర ఉన్నవారికో, దోచుకునే వారినో నియమించలేదని, ప్రజాసమస్యలపై అవగాహన ఉన్నవారిని డివిజన్ అధ్యక్షులుగా ఎన్నుకోవడం జరిగిందని, మిగతా పార్టీల్లాగా వాడుకోవడం... వదులుకోవడం మాసిద్ధాంతం కాదని, ఒక్క అవకాశం అని అధికారంలోకి వచ్చి ప్రజలకు నరకం చూపిస్తున్న వైసీపీ ప్రభుత్వాన్ని ప్రజలు చావుదెబ్బ కొట్టే రోజులు తొందరలోనే ఉన్నాయని, ఇంటిన్ను, చెత్తపన్ను, వన్ టైమ్ సెటిల్ మెంట్ పై కొట్టకమిటీలతో రానున్న రోజుల్లో పోరాడుతాంమని, వైసిపి కార్పొరేటర్లు ఒక్కరైనా పన్నుల పెంపుపై కౌన్సిల్‌లో మాట్లాడలేదని,కార్పొరేషన్స్ కాంట్రాక్ట్లు,అక్రమ కట్టడాలపై వైసీపీ కార్పొరేటర్లకు శ్రద్ధ ఉందని, వంగవీటి వంగవీటి రాధాపై రెక్కీ గురించి విలేకరులు అడిగిన ప్రశ్నకు స్పందిస్తూ వంగవీటి రాధా నిస్వార్థ నాయకుడని,పేదలకు అండగా నిలబడే వ్యక్తి, మచ్చలేని నేత అని,ఏరోజు పదవులకోసం పాకులాడలేదని,అలాంటి నేతపై రెక్కీ నిర్వహించడం దారుణమని, రెక్కీ నిర్వహించడాన్ని ప్రభుత్వం చాలా సీరియస్‌గా పరిగణలోకి తీసుకోవాలని, పోలీస్‌శాఖ వారు లోతుగా దర్యాప్తు చేపట్టి, రెక్కీ నిర్వహించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని మహేష్ డిమాండ్ చేశారు. ఈ విలేకరుల సమావేశంలో ఉపాధ్యక్షులు వెన్నాశివ శంకర్, కామాల సోమనాథం, జనసేన నాయకులు జగడం శ్రీనివాస్, నజీబ్, బావి శెట్టి శ్రీను, వెంకటేష్, శివ, రామయ్య తదితరులు పాల్గొన్నారు.

# వంగవీటి రంగా పేరు ఒక్క జిల్లా కు ప్రకటించాలి

## జనసేన పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి, విజయవాడ నగర అధ్యక్షుడు పోతిన మహేష్



**విజయవాడ, (జనస్వరం) :** వంగవీటి రంగా 33వ వర్ధంతి సందర్భంగా జనసేన పార్టీ విజయవాడ నగర అధ్యక్షులు రాష్ట్ర అధికార ప్రతినిధి మరియు పశ్చిమ నియోజకవర్గ ఇన్చార్జి పోతిన వెంకట మహేష్ పలుచోట్ల జరిగిన వర్ధంతి కార్యక్రమంలో పాల్గొని అనేక సేవ కార్యక్రమ లు నిర్వహించారు ఈ సందర్భంగా మొదట వంగవీటి రంగా తన యుడు వంగవీటి రాధ తో కలిసి బందర్ రోడ్ లోగల వంగవీటి మోహన రంగా గారి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మహేష్ మాట్లాడుతూ పేద బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి వంగవీటి మోహన రంగా విద్యార్థి దశ నుంచే సామాజిక స్పృహ కలిగిన ప్రజా సమస్యలపై పోరాటం చేసే లాగా విద్యార్థి నాయకత్వాన్ని తయారు చేసిన గొప్ప వ్యక్తిఅని, పేద వారికి సొంత ఇంటి కల సాకారం కోసం మూడు దశాబ్దాల కింద నిరంతరం పోరాటం చేసి, ఇళ్ల పట్టాలకు నామమాత్రం ధరకే రిజిస్ట్రేషన్ చేయాలని పోరాటం చేసిన యోధుడని, అటువంటి వ్యక్తికి నిజమైన నివాళి అర్పించడం అంటే వారి ఆశయాలను తూచా తప్పకుండా పాటిస్తూ ప్రజల కోసం పోరాటం చేసి, వారికి అండగా నిలబలన్నారు. వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రభుత్వం జిల్లాల పునర్విభజనలో భాగంగా చిన్న జిల్లాలో ఏర్పాట్లు లో ఏదో ఒక జిల్లాకు వంగవీటి మోహన రంగా పేరును నామకరణం చేయాలని డిమాండ్ చేసారు, ఆ పేరు కూడా కృష్ణా జిల్లాలో ఒక జిల్లాకు పేరు పెడితే వంగవీటి మోహన రంగా పేరుకు సార్థకం చేసినట్లవుతుందని, ఈ విషయంలో వల్లభనేని వంశీ చొరవ తీసుకోవాలని, రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తూ అందుకు భిన్నంగా వ్యవహరించినట్లయితే రాష్ట్రవ్యాప్తంగా ఈ ప్రభుత్వంపై ఉద్యమిస్తామని పోతిన మహేష్ హెచ్చరించారు అనంతరం 44 డివిజన్‌లో చెరువు సెంటర్ వద్ద మల్లెపూ. సురేష్ విజయ లక్ష్మీ ఆధ్వర్యంలో ఆధ్వర్యంలో వంగవీటి మోహన రంగా 33వ వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న మహేష్ రంగ గారి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు అనంతరం పేదలకు పండ్లు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో ముఖ్య నాయకులు మైలవరపు కొండలరావు, స్టాలిన్, నగర ఉపాధ్యక్షులు వెన్న శివశంకర్, గంజి పవన్, షేక్. ఐజాక్, బావి శెట్టి శ్రీను, మూర్తి, పుల్లారావు, తదితరులు పాల్గొన్నారు. 48 డివిజన్ లో సొరంగం సెంటర్ వద్ద వేవిన.నాగరాజు, నరేష్ ఆధ్వర్యంలో వంగవీటి మోహన రంగా 33వ వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న మహేష్ రంగ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం పేదలకు పండ్లు పంపిణీ చేశారు,చిట్టినగర్ సెంటర్ వద్ద నారంశెట్టి కూర్మా రావు ఆధ్వర్యంలో వంగవీటి మోహన రంగా 33వ వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న మహేష్ రంగ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం బంగా రయ్య కొట్టు సెంటర్ వద్ద అ తమ్మిన రఘు ఆధ్వర్యంలో వంగవీటి మోహన రంగా 33వ వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న మహేష్ రంగ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం పేదలకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నగర కమిటీ సభ్యులు కొర్ర గంజి వెంకట రమణ, జగదీష్, వెంకటేష్, పోతిన అదిత్, నాగోతి సాయి తదితరులు పాల్గొన్నారు. 50వ డివిజన్ లో మహంతిపురం సాయిబాబా గుడి సెంటర్ వద్ద రెడ్డిపల్లి. గంగా చోక్కర. నగేష్ గార్ల ఆధ్వర్యంలో వంగవీటి మోహన రంగా 33వ వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న మహేష్ రంగ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం పేదలకు పండ్లు, పుస్తకా లు పెన్నులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రామిశెట్టి మురళి, సాబ్కార్ నరేష్, నూనె సోమశేఖర్ తదితరులు పాల్గొన్నారు. 51వ డివిజన్‌లో నెహ్రూ బొమ్మ సెంటర్ వద్ద గురువు మదన్, రాజు ఆధ్వర్యంలో వంగవీటి మోహన రంగా 33వ వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న మహేష్ రంగ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు అనంతరం నిత్యావసర సరుకులు, దుప్పట్లు, కమలాకాయలు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో అమ్మవారి ధార్మిక మండలి సభ్యులు రాళ్ళ పూడి గోవింద్, నెల్లి బిల్లీ కనకారావు, ఆలమూరి సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు 52 వ డివిజన్ లో బ్రాహ్మణ వీధిలో పోలిశెట్టి శివ ఆధ్వర్యంలోవంగవీటి మోహన రంగా 33వ వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న మహేష్ రంగ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం పేదలకు అన్నదానం పండ్లు పంపిణీ చేశారు. 62వ డివిజన్‌లో సోడిశెట్టి. రాధా ఆధ్వర్యంలో వంగవీటి మోహన రంగా వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మహేష్ రంగ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు వంగవీటి రంగా 33వ వర్ధంతి మధుర నగర్ లోని 29వ డివిజన్లో కెన్భూరి కృష్ణ ఆధ్వర్యంలో నివాళులర్పించే కార్యక్రమంలో జనసేన పార్టీ విజయవాడ నగర అధ్యక్షులు పోతిన వెంకట మహేష్ పాల్గొని ఘనంగా నివాళులు అర్పించారు. ముఖ్య నాయకులు మైలవరపు కొండలరావు, స్టాలిన్, నగర ఉపాధ్యక్షులు వెన్న శివశంకర్, గంజి పవన్, షేక్. ఐజాక్, బావి శెట్టి శ్రీను, మూర్తి, పుల్లారావు, తదితరులు పాల్గొన్నారు.







జనస్వరం

అక్షరమే ఆయుధం

www.janaswaram.com

## పాఠకులకు మనవి

జనస్వరం ఈ - వార్తపత్రిక (వార సంచిక) నందు మీ వాణిని వినిపించాలనుకుంటున్నారా? మీ నియోజకవర్గ ప్రాంతంలో జరిగిన సంఘటన లను మన వార్తా పత్రిక నందు పంచుకోవాలనుకుంటున్నారా..? మీ సమ స్యలను మా పత్రికలో విన్నవించుకోవాలని అనుకుంటున్నారా..? మీ స్వరంతో ప్రజలకు మరింత చేరువ అవ్వాలంటే మాకు ఈ కింది వాటిని పంపించండి

వాట్సాప్ / టెలిగ్రామ్ - **9642067900**

జీ మెయిల్ - janaswaramnews@gmail.com

---

జనస్వరం న్యూస్ వెబ్ సైట్ మరియు వార్తాపత్రిక మరింత నాణ్యమైన వార్తా ప్రపంచాన్ని మీ ముందుకు తీసుకురావడానికి మీ వంతు సహాయంగా ఆర్థికంగా, చేదోడుగా నిలవాలని కోరుకుంటున్నాము..

phone pe / google pay

UPI id : janaswaram@ybl